# మినీ కథలు:

## గోడ



రాజ్

ఉదయం బడి వదలగానే ఇంటికెళ్తే అన్నం లేదంది తల్లి. సాయంత్రం బడినుంచి రాగానే మర్రి ఆకులు. లోలుగాకులు కోసుకొని రావాలంది. రెండు కట్టలన్నా విస్తరాకులు కుట్టకపోతే రేపు బియ్యానికి డబ్బు లేదంది. కుట్టడానికి చీపురు పుల్లలు కూడా చీరి పెట్టాలంది.

ముఖ్యంగా గోలీకాయలు కొనుక్కోవడానికి పదిపైసలడిగితే రెండు రోజులనుంచి వాయిదా వేస్తోంది. ఈ రోజు కూడా ఇవ్వలేదు. అందుకే చెప్పరానంత కోపంగా వున్నాడు సుబ్బు.

ఇంట్లో ఏదో సుబ్బు. సుబ్బు అని ముద్దుగా పిలుస్తుంటే. తోటి పిల్లలు అందరూ సుబ్బిగా అని పిలుస్తున్నారు. ఈ విషయంలోకూడా పట్టలేనంత కోపంగా వున్నాడు సుబ్బు. వాడి అసలు పేరు శోభనాద్రి. వీధి బళ్ళో ఐదవతరగతి చదువుతున్నాడు.

ప్రతి విషయంమీద క్రోధం పెరిగిపోయి మధ్యాహ్నం బడిమానేసి చెట్టెక్కి గుబురు ఆకుల మధ్య కనిపించకుండా ఒదిగి కూర్చున్నాడు. ఎవరైనా చూసి తల్లితో చెపుతారేమోనని భయం భయంగానే చుట్టూ చూస్తున్నాడు. కొమ్మల సందుల్లోంచి చూస్తుంటే దూరంగా బడిషెడ్డు కన్పిస్తుంది. బడి ఎప్పుడు వదులుతారా అని మాటిమాటికి సూర్యుడికేసి. బడివరండాలో వ్రేలాడుతూ లీలగా కన్పిస్తున్న గంటవైపు మార్చి మార్చి చూస్తున్నాడు.

ఆ బడి గంటల కంటే సుబ్బుకి తనతో చదువుకొనే కామందుగారి ఏకైక పుత్రుడు ప్రసాద్‌బాబు వాళ్ళ మైసూరు గిత్తల మెళ్ళో గంటల శబ్దమే ఆనంగంగా, శ్రావ్యంగా వుంటుంది. వాటిని పొద్దున్నే బీటికి తోలుకెళ్ళే పోలిగాడి పనే హాయి అనుకుంటాడు సుబ్బు.

గణగణమని బెల్లు మోగింది. మరో ఐదు నిముషాలు అలాగే కూర్చొని ఎవరి కంటా బడకుండా మెల్లగా చెట్టు దిగి బయలుదేరాడు సుబ్బు.

అప్పటికే పిల్లలంతా ప్రసాద్‌బాబు వాళ్ళ గోడ ప్రక్కన గోలీ కాయలు ఆడుతూనే వున్నారు. ప్రసాద్‌బాబు అప్పటికే నాలుగు గోలీలు పోగొట్టుకున్నాడు. ప్రసాద్‌బాబు రోజూ ఎన్ని గోలీలు ఓడినా ఆఖరికి బలవంతంగానైనా లాక్కుంటాడు. గెలిస్తే ఒక్కటీ ఇవ్వడు.

సుబ్బు దగ్గర ఒక్క గోలీ కూడా లేదు. ఎవర్ని అడిగినా యివ్వరు. నెమ్మదిగా ప్రసాద్‌బాబు దగ్గరకు వెళ్ళి తాను ఆడి గెలిచిపెడ్తానని ఒక గోలీ కాయ తీసుకున్నాడు. సుబ్బు మంచి ఆటగాడు కనుక ప్రసాద్‌బాబు వెంటనే గోలీ ఇచ్చాడు. తాను ఆడినా ఎలాగూ గెలవలేడు. రోజూ తను ఓడిన తన గోలీలు ఊడలాక్కోవటమే కాక. మిగిలిన పిల్లల గోలీలు ఎప్పుడు గెల్చుకోలేడు. ఇవ్వాళ అవి కూడా వస్తాయని అతడి ఊహ.

సుబ్బు ఆడుతుంటే ప్రసాద్‌బాబు చప్పట్లు కొడుతూ నిలుచున్నాడు. అరగంటలో అందరి దగ్గర గోలీలు గెల్చుకున్నాడు సుబ్బు. ఆట ఆగిపోయింది. అంతే. మిగిలిన పిల్లలంతా ఉక్రోషం పెరిగిపోయి జట్టుగా సుబ్బుమీదికి వచ్చారు. అన్యాయంగా గెల్చిపెట్టావని తన్నబోయారు.

ప్రసాద్‌బాబు ముందుకు రావడంతోఆగిపోయారు. తమ ఈడువాడు తమతో చదువుకుంటున్నవాడే అయినా ప్రసాద్‌బాబుని చూస్తే ఈ వయసునుంచే వాళ్ళకు భయం. భక్తి. గౌరవం. ప్రసాద్‌బాబు వాళ్ళ నాన్న ఊరికి ప్రెసిడెంటు. ప్రసాద్‌బాబు వాళ్ళకు పేద్ద గోడవున్న మేడవుంది. ఐదు జతలు మైసూరు గిత్తలు. పదిమంది పాలెర్లు. ఎన్నో ఆవులు. గేదెలు. గొర్రెల మంద. ఎంతో డబ్బు-ఇవన్నీ భయపెడ్తుంటాయి వాళ్ళను పసితనం నుంచే. ఇంక లాభం లేదనుకొని బడి ఎగ్గొట్టినట్లు తల్లితో చెబుతామని సుబ్బుని బెదిరించి అక్కడనుంచి వెళ్ళిపోయారు పిల్లలంతా.

సుబ్బుకు ముందు భయంవేసింది. అయినా లెక్కచెయక రేపు ఆటకు గోలీలు వచ్చాయి. తల్లి దగ్గర పది పైసలకోసం పడిగాపులు పడవలసిన అవసరం వుండదన్న సంతోషంతో, గోలీలు ఒకటొకటే తుడిచి పుస్తకాల పెట్టెలో వేసుకుంటున్న ప్రసాద్‌బాబు దగ్గరకు వెళ్ళాడు.

“ఇరవై గోలీలు గెల్చిపెట్టానుగా” తనకు నాలుగు గోలీలు ఇమ్మన్నాడు. ప్రసాద్‌బాబు ఇవ్వనన్నాడు. సుబ్బు నీరుగారిపోయి. రేపు కూడా గెల్చిపెడతాను. రోజూ గెలిచిపెడతాను కనీసం రెండిమ్మని బలిమాలాడు. ససేమిరా ఇవ్వనన్నాడు. నా గోలీతోనే కదా ఆడావు. నేనివ్వకపోతే దేంతో ఆడేవాడివి అన్నాడు. ఏదోలే అని ఆడనిచ్చినందుకే, అన్నాడు.

సుబ్బు ఒక్కసారి దుమ్ముకొట్టుకొని వున్న తన కాళ్ళకేసి, చేతులకేసి చూస్కున్నాడు. తన శ్రమనంతా అతడు పెట్టెలో దాచుకొంటున్నట్టు అనిపించింది. అన్యాయం ఆక్రోశించింది అతడి మనస్సులో.

ఇంకోరోజు అయితే ప్రసాద్‌బాబును ఏమీ అనగలిగేవాడు కాదుకానీ ఆ రోజు ఉదయం నుంచే సుబ్బు మనసులో పేరుకుపోయి ఉన్న కోపం, కసి ఆగనివ్వలేదు. ఘర్షణకు దిగాడు. ఇస్తావాలేదా అని ప్రసాద్‌బాబు చొక్కా పట్టుకున్నాడు.

ప్రసాద్‌బాబు ఇంకా కోపంతో రెచ్చిపోయాడు. నీ కెందుకివ్వాలిరా లంజకొడకా అని తిట్టి, బలంకొద్దీ ఒక తాపుతన్ని ఇంటివైపు పరుగెత్తాడు. సుబ్బు కిందనుంచి ఒళ్ళు దులుపుకొని లేచేసరికే, గేటు తెరుచుకొని ఇంట్లోకి వెళ్ళిపోయాడు ప్రసాద్‌బాబు.

కోపం, కళ్ళల్లోంచి కిందకు దుముకుతుంటే ఏమీ చెయ్యలేక అలాగే నిలబడిపోయాడు సుబ్బు. సుబ్బు హృదయం అగ్నిగోళంలా తయారైంది ఇంటికెళ్తే తల్లి కొడుతుందేమోనన్న భయం, మరోప్రక్క ప్రసాద్‌బాబు మీద కోపం. నిలవనివ్వడం లేదు అతడిని.

పొద్దు క్రుంగబోతోంది. సుబ్బు ఓ బండ రాయిని చేతిలోకి తీసుకొని ప్రకాష్‌బాబు వాళ్ళ గోడ దగ్గరగా నడిచాడు. వున్న బల మంతా ఉపయోగించి చేతిలో బండతో గోడను పొడుస్తూ కూర్చున్నాడు. చిన్న చిన్న సిమెంటు పెచ్చులు ఊడిపడుతుందే కానీ, గోడ మాత్రం అలానే వుంది.

రాళ్ళు మార్చి మార్చి తీసుకొని కసికొద్దీ గోడను పొడుస్తున్నాడు. ఆ గోడను ఎలా అయినా పడగొట్టాలి. అది అతడి కసి. కోపం. అగ్ని. అతడి చిన్న చేతులకు బలం రావాలి గిరి. ఆ రాళ్ళు పదునెక్కాలిమరి. ★

# అబద్ధం ఖరీదు



పాలకూర సీతాలత

సత్యమూర్తి ఆ ఆఫీసులో గుమాస్తా. వాళ్ళ ఆఫీసరు దూర్వాసరావు. పేరుకు తగ్గట్టే మహా కోపిష్టి. ఆయనతో ఎవ్వరూ బొంకలేరు. ఒకవేళ బొంకిన బొంకులు బయటపడితే. ఆ వ్యక్తిని మరి వదలడు.

సత్యమూర్తికి హాయిగా ఓ పదిహేను రోజులు సెలవుపెట్టి ఇంటిదగ్గర గడపాలని వుంది. సెలవుకు కారణం కన్పించలేదు. పైగా దూర్వాసరావు అన్నీ పరిశీలించి నిజం అయితేనూ. అవసరం అయితేనూ మాత్రమే సెలవు ఇస్తాడు.

పులిబోనులాంటి ఆఫీసరు గదిలోకి మేకలాగ జొరబడ్డాడు సత్యమూర్తి. చేతిలో సెలవు దరఖాస్తుతో. కజిన్ సిస్టర్ పెళ్ళి అనీ సొంతసోదరులు లేనికారణంగా అన్న తనే అయి పెళ్ళిజరిపించాలనీ రాశాడు. ఆఫీసరు గారి ముఖంలోకి ఆత్రంగా చూశాడు.

"పెళ్ళికి అన్నాళ్ళు ఎందుకోయ్? ఎక్కడ పెళ్ళి? మీ ఊరు వరంగల్‌లోనేనా? ఈ హైద్రాబాద్‌కు నాల్గు గంటల ప్రయాణం. ఒక వారం ఇస్తాను సెలవు. అంతే" అన్నారు దూర్వాసరావుగారు.

సత్యమూర్తి తన తెలివికి సంతోషం చాటు. "మేరేజ్ ఎట్ భోపాల్" అని రాశాడు దరఖాస్తులో. అది చూసి పిసూ "ఆలోచించండి సార్. ప్రయాణానికే కెలం పట్టేస్తుంది. పైగా బాధ్యతలన్నీ నావే" అన్నాడు.

"రేపు చెప్తాలే" అని వాయిదా వేశారు దూర్వాసరావు.

ఆ మర్నాడు సత్యమూర్తిని తన గదికి పిల్చి ఇలా అన్నారు దూర్వాసరావు—

"నీ సెలవు గ్రాంట్ చేశానోయ్ పదిహేను రోజులు. నువ్వు వెళ్ళేముందు మా ఇంటికి ఒకసారి రా. భోపాల్‌లో మా అన్నయ్య వున్నాడు. అడ్రస్ యిస్తాను. నేనిచ్చే ఒక ప్యాకట్టు అతనికి ఇయ్య. నువ్వు వచ్చేటప్పుడు ప్రస్తుతం అక్కడ వున్న మా చిన్న అబ్బాయిని నీతో తీసుకు వచ్చెయ్యి. వాడికి ఎముకలు.... నీకు తెల్సుగా. ఒక్కడూ రాలేడని. నిన్ను తీసుకురమ్మంటున్నాను. మా అన్నయ్య నాకోసం కొన్ని వస్తువులు కొనిస్తాడు. అవి కూడా తీసుకురా. నువ్వు వెళ్ళేది రేపు కనుక ఈ సాయంత్రం మా ఇంటికి రా."

పదిహేను రోజులు సెలవు సంపాదించాలని అబద్ధం ఆడి. హాయిగా వరంగల్‌లోనే ఉందామనుకున్నాడు. ఈ పెళ్ళి గురించి చెప్పింది కూడా అబద్ధమే. ఈ అబద్ధాన్ని ఒప్పుకునే ధైర్యం లేదు. డబ్బు ఖర్చు పెట్టి భోపాల్ వెళ్ళి తిరాలి కాబోలు అక్కడ తనకి పని లేకపోయినా. తల తిరిగింది. అంతవరకూ నిల్చున్న సత్యమూర్తి ఓ కుర్చీలో కూలబడ్డాడు.

ఉచితం ఉచితం ఉచితం

తెల్లమచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మం వలె మండిపోవును. ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితంగా పంపెదము.

వెంటనే వ్రాయండి Address:

Samaj Kalyan (R. L. 78)
(P. o.) Katri Sarai (Gaya)

డా॥ పి.వి.కె.రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్



వైద్యవిద్వాన్ - వైద్యాచార్య. హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగముచిన్నదగుట, శీఘ్రస్కలనము-శుక్లనష్టము. మూత్ర రోగములకు మానసిక వ్యాధులకు ఆయుర్వేద చికిత్స. పోస్టుద్వారా కూడా చికిత్స గలదు.

రావూస్ క్లినిక్

టి. బి. రోడ్, తెనాలి, ఫోన్: 700

SUVARNA

రు. 5000/- విలువగల బహుమతులు గెలవండి. ఎంట్రి ఫీజు లేదు

బహుమతులు: వాచీలు, కెమెరాలు, టేపు రికార్డర్, రికార్డ్ ప్లేయర్స్, జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్. ఏదో ఒక బహుమతి. కన్సొలేషన్ బహుమతి: 4 బాండ్ సూపర్ మోడల్ ట్రాన్సిస్టర్ తగ్గింపు ధరపై రు. 165/-. ఇతర వాటితో వేరుగా వున్నదానికి మొదటి బహుమతి. అదేవిధంగా వున్నదానికి కన్సొలేషన్ బహుమతి ఇవ్వబడును. ఇది అమ్మకం అభివృద్ధి పథకం. ప్రమోటర్ల తీర్మానం ఖాయమైనది మరియు న్యాయరీత్యా చట్టబద్ధమైనది.

సహాయమునకు 58

| | | | |
|---|---|---|---|
| 7 | 22 | 19 | 10 |
| 17 | 12 | 13 | 16 |
| 14 | 15 | 18 | 11 |
| 20 | 9 | 8 | 21 |

నిబంధనలు: తెల్లకాగితముపై 16 గడులను నమూనాలో వున్న విధంగా తయారుచేసి 8 (ఎనిమిది) నుండి 23 (ఇరవైమూడు) వరకుగల అంకెలను ఒకేసారి మాత్రమేవాడి ఎటుకూడినా మొత్తం 62 (అరవై రెండు)వచ్చునట్లు వేయాలి. బహుమతి గెలిచినవారికి పోస్టేజి, ప్యాకింగ్ మొదలగు ఫీజులు చెల్లించుటకు తెలియపర్చబడును. ఇంటిమేషన్ లెటర్‌లో తెలియపర్చినవిధంగా బహుమతులు పంచబడును. ఒక కుటుంబం ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. జ్యూరిస్ డిక్షన్‌లో ఢిల్లీలో మాత్రమే. మా కార్యాలయమునకు మొదటగాచేరిన ఎంట్రీకి రు. 101/- ప్రత్యేక బహుమతి ఇవ్వబడును. ముగింపు తేది: 30-8-78

ALPINE AGENCIES (WA-30) Geeta Colony, Delhi. 110031.